www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

**విలేకరులు కావలెను:**



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 182 | సోమవారం | 28, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥





## సర్కార్‌ను మేమెందుకు పడగొడ్తం..

# ప్రజలే చూసుకుంటరు

- కాంగ్రెస్ పాలన చూస్తుంటే బాధేస్తోంది.. మంచిగున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారు
- నంబర్-1 నుంచి 14వ స్థానానికి దిగజార్చారు.. అంతటా కరెంటు కోతలు.. సాగునీరు లేదు
- తెలంగాణ రైతాంగం మళ్లీ దోపిడీకి గురవుతోంది
- అప్పుడూ.. ఇప్పుడూ తెలంగాణకు నం.1 విలన్ కాంగ్రెస్సే
- భూముల అమ్మకం తప్పుకాదు.. అవసరమైతేనే అమ్మాలి
- 11 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ 11రూపాయలైనా ఇచ్చిందా?
- కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపాలి
- రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం
- ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (వార్త వేదిక సూర్య):** తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం పాలిస్తున్న తీరును చూస్తుంటే.. తనకు బాధ కలుగుతోందని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేస్తుంటే తన మనసు కాలుతోందని, దుఃఖం వస్తోందని తెలిపారు. తమ హయాంలో తెలంగాణలో భూముల ధరలు పెంచితే ఇప్పుడు దారుణంగా పడిపోయాయన్నారు. ఎక్కడ చూసినా కరెంటు కోతలే ఉన్నాయని, ప్రజలకు తాగునీరు, పంటలకు సాగునీరు అందడం లేదని, తెలంగాణ రైతాంగం మళ్లీ దోపిడీకి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతోందని మండిపడ్డారు. ఏడాదికి రూ.10 నుంచి రూ.15 వేల కోట్ల ఆదాయాన్ని తాము పెంచితే.. రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని, అవివేకంతో నాశనం చేశారని ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని తాము అద్భుతంగా తీర్చిదిద్దితే.. ఒక్క ఏడాదిలోనే పరిస్థితి అంతా తలకిందులైందని వ్యాఖ్యానించారు. 'కేసీఆర్ పక్కకు పోగానే ఇంత ఆగమైతదా?' అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ 11 ఏళ్లలో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మావోయిస్టులను ఏరివేసేందుకంటూ చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపాలని, ప్రజాస్వామ్యానికి అవకాశమిస్తూ నక్సలైట్లతో చర్చలు జరపాలని అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణకు ఎప్పుడూ నంబర్‌వన్ విలన్ కాంగ్రెస్ పార్టీయేనని, మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని దెబ్బతీసిందని అన్నారు.


### శ్రీరామచంద్రుని స్ఫూర్తితో..

"కన్నతల్లిని, జన్మభూమిని మించిన స్వర్గం ఏదీ లేదన్న శ్రీరామచంద్రుని స్ఫూర్తితో.. దిక్కుతోచని స్థితిలో, ఆత్మహత్యలకు ఆలవాలమై, వలసలకు నిలయమై, వలసవాదుల విషకౌగిలిలో చిక్కి నలిగిపోతున్న తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేయాలని, స్వరాష్ట్రం సాధించాలని నేను ఒక్కడిగా బయలుదేరిన. తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన. 25 ఏళ్ల క్రితం ఈ గులాబీ జెండా ఎగిరింది. ఈ జెండాను ఎందరో అవమానపరిచారు. అవహేళన చేశారు. అనేక త్యాగాలతో, ఆత్మ బలిదానాలతో ఎగిరిన జెండా... ఉద్యమ తరంగమై ఎగిసిపడింది. ఒకదశలో బరిగీసి.. బిడ్డా నా తెలంగాణను అక్కడ పెట్టు అని నిలబడినం. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ప్రజలు దీవిస్తే పదేళ్ల పాటు ధగధగలాడే తెలంగాణను తయారుచేసినం. 25 ఏండ్ల సుదీర్ఘ చరిత్రతో ఈ వరంగల్

మిగతా 2లో..

# పహల్గాం కేసు ఎన్ఐఏకు..

- విచారణ ముమ్మరం చేసిన దర్యాప్తు సంస్థ
- కీలకంగా మారిన ఓ ఫొటోగ్రాఫర్ వీడియో
- దాడికి సహకరించిన 15మంది స్థానికులు
- 22 గంటల పాటు గుట్టలు ఎక్కి దిగివచ్చిన టెర్రరిస్టులు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (వార్త వేదిక సూర్య):** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఇ టీవల జరిగిన ఘోర ఉగ్ర దాడి కేసు దర్యాప్తు బా ధ్యతలను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) స్వీకరించింది. ఈ దాడిలో ఒక నేపాల్ జాతీయునితో సహా మొత్తం 26 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు ఈ కేసును ఎన్ఐఎకి బదలీ చేసినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఇప్పటి వరకు ఈ కేసు దర్యాప్తును జమ్మూ కాశ్మీర్ పోలీసులు పర్యవేక్షించారు. అయితే, ఘటన తీవ్రత దృ ష్టా కేంద్ర ప్రభుత్వం దీనిని ఎన్ఐఎకి అప్పగించాలని నిర్ణయించింది. ఎన్ఐఎకి కేసు అప్పగించడం తో జమ్మూ కశ్మీర్‌లో అధికారికంగా దర్యాప్తు సం స్థ పహల్‌గామ్ ఘటనపై కేసు నమోదు చేసింది. దాడి జరిగిన మరునాడు ఈ నెల 23 నుంచే ఎన్ఐఎ బృందాలు పహల్‌గామ్‌లోని ఘటన స్థలంలో మోహరించాయి. ఐజి, డిఐజి, ఎస్పి స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఈ బృందాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి.

సుందర పర్యాటక ప్రదేశం బైసరన్ లోయలో ఈ నెల 22న ఈ భయానక దా డిని ప్రత్యక్షంగా చూసిన సాక్షులను ఎన్ఐఎ అధికారులు క్షుణ్ణంగా విచారిస్తున్నారు. సంఘటన జ రిగిన తీరును, ఉగ్రవాదుల కదలికలను కూలంకషంగా అడిగి తెలుసుకుంటున్నారు. ఉగ్రవాదులు ఘటన స్థలానికి ఎలా చేరుకున్నారు, దాడి తరువా త ఎలా తప్పించుకున్నారు అనే కోణంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఎన్ఐఎ బృందాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో ఘటన స్థలంలో

మిగతా 5లో..



## నక్సలిజం శాంతిభద్రతల సమస్యకాదు

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (వార్త వేదిక సూర్య):** నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుందని, దానిని శాంతిభద్రతల అంశంగా పరిగణించడంలేదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలుసుకుని వినతిపత్రం అందజేసి ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మా వోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపే విధంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశా రు. కాల్పుల విరమణకు కేంద్రప్రభుత్వాన్ని ఒ ప్పించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. గతం లో నక్సలైట్లతో శాంతిచర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత, మాజీ హోమ్ మంత్రి కె.జానారెడ్డికి ఉందని, ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు , సూచనలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వారికి వివరించారు.




## పహల్గాం ఉగ్ర దాడితో దేశ ప్రజల రక్తం మరుగుతోంది

- బాధిత కుటుంబాలకు న్యాయం చేసే పూచీ నాది
- ఉగ్రవాదులకు, కుట్రదారులకు అత్యంత కఠిన శిక్ష
- కశ్మీర్‌లో శాంతియుత వాతావరణాన్ని చూసి శత్రువులు తట్టుకోలేకపోతున్నారు.. అందుకే ఇంత కుట్ర: మోదీ
- యుద్ధానికి సిద్ధంగా ఉన్నామంటూ 'ఎక్స్'లో నేవీ పోస్ట్
- అరేబియా సంద్రంలో నౌకా విధ్వంసక క్షిపణి పరీక్షలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (వార్త వేదిక సూర్య):** పహల్గాం ఉగ్రదాడి చిత్రాలు చూసి దేశంలోని ప్రతి పౌరుడి రక్తం మరుగుతోందన్న విషయం తనకు అర్థమవుతోందని.. బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వారికి న్యాయం చేసే పూచీ తనదని.. పర్యాటకులపై దాడికి పాల్పడ్డవారికి, దాడి వెనుక సూత్రధారులకు అత్యంత కఠిన శిక్ష విధిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించి విచారాన్ని వ్యక్తం చేసిన ప్రధాని.. దేశ ప్రజలందరి హృదయాలనూ ఉగ్రదాడి తీవ్రంగా బాధించిందని చెప్పారు. ఈ దాడిలో తమవారిని కోల్పోయిన బాధితుల ఆవేదనను.. రాష్ట్రాలకు, భాషలకు అతీతంగా దేశంలోని ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నారని, ఈ క్రూర దాడిని ముక్తకంఠంతో నిరసిస్తున్నారని వ్యాఖ్యానించారు. "జమ్ముకశ్మీర్‌లో మళ్లీ శాంతియుత వాతావరణం నెలకొంటోంది. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకుంటున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయి. ప్రజాస్వామ్యం బలోపేతమై, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ప్రజల ఆదాయం పెరుగుతోంది. యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయి. దేశ శత్రువులు, కశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చట్లేదు. వారి దీన్ని చూసి ఓర్వలేకపోతున్నారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉండే సూత్రధారులు కశ్మీర్ మరోసారి నాశనం కావాలనుకుంటున్నారు. అందుకే ఇంత పెద్ద కుట్రకు తెగబడ్డారు." అని ప్రధాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించేవారి పిరికితనానికి ఈ దాడి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

"ఉగ్రవాదంపై మనం జరుపుతున్న పోరులో..

మిగతా 5లో..



## హైదరాబాద్‌లో పాకిస్తానీయులకు లీవ్ ఇండియా నోటీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (వార్త వేదిక సూర్య):** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ పాక్ పై దౌత్య దాడికి దిగింది. ఇందులో భాగంగా భారత్‌లో ఉన్నటు వంటి పాక్ పౌరులను ఆ దేశానికి పంపించేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో హైదరాబాదులోని పాకిస్తానీయులకు లీవ్ ఇండియా పేరుతో అధికారులు నోటీసులు అందజేశారు. హైదరాబాదులో మొత్తం 230 మంది పాకిస్తానీయులు ఉన్నట్లు గుర్తించారు. 199 మందికి లాంగ్ టర్మ్ వీసాలు, 31 మందికి షార్ట్ టర్మ్ వీసాలు ఉన్నాయని గుర్తించారు. షార్ట్ టర్మ్ వీసాలు ఉన్న ఎనిమిది మందికి దేశం విడిచిపోవాలని నోటీసులు జారి చేశారు. మెడికల్ వీసాలు తీసుకున్న వారికి ఈ నెల 29 వరకు గడువు విధించారు. పాకిస్తానీయులు తెలంగాణ రాష్ట్రం విడిచి

మిగతా 5లో..

## కొత్త సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కుడ్లిగి రామకృష్ణారావు (1991) నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి ఈనెలాఖరుకు పదవీ విరమ ణ చేయనున్నారు.ఆమె స్థానంలో రామ కృష్ణారావు మే 1వ తేదీన బాధ్యతలు చేపట్టను న్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక



శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఈయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు మే ఒకటో తేదీ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపడతారు.



## బలగాల అధీనంలో కర్రెగుట్టలు

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (వార్త వేదిక సూర్య):** ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపడుతున్నారు. బలగాలు కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టాయి. ఈక్రమంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలు ఉన్నట్లు సమాచారం. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని చెబుతున్నారు.

మిగతా 5లో..

## సర్కార్‌ను మేమెందుకు పడగొడ్తం..

# ప్రజలే చూసుకుంటరు

(మొదటి పేజీ తరువాయి)

గడ్డమీద రజతోత్సవ సభను జరుపుకొంటున్నాం" అని కేసీఆర్ అన్నారు. 60 ఏండ్ల సమైక్య పాలనలో తెలంగాణ.. వేదనకు, దుఃఖం, హింస, అణవేతకు గురైందని, ఆనాడు కాంగ్రెస్, టీడీపీలో ఉన్న ఇక్కడి నేతలు.. పదవుల కోసం పెదవులు మూసుకున్నారే తప్ప.. ఏనాడూ నోరు తెరిచి మాట్లాడలేదని, గులాబీ జెండా ఎగిరేదాకా సోయిని ప్రదర్శించలేదని ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శాసనసభలో.. తెలంగాణ పదాన్ని నిషేదించారని తెలిపారు. ఆనాడైనా, ఈనాడైనా తెలంగాణకు విలన్ నెంబర్‌వన్ కాంగ్రెస్ పార్టీయేనని కేసీఆర్ అన్నారు. "తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్నప్పుడు బలవంతంగా ఆంధ్రాలో విలీనం చేసింది కాంగ్రెస్ పార్టీ.. జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం. 1969లో ఉద్యమం వస్తే.. 400 మంది తెలంగాణ బిడ్డల్ని పిట్టల్లా కాల్చి చంపింది ఆనాడు ఉన్న ఇందిరాగాంధీ ప్రభుత్వం. మళ్లీ 2001 నుంచి మనం విజృంభిస్తే మళ్లీ ఇదే కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు ఏడిపించింది. నా నిరాహార దీక్ష, ప్రజల భయంకరమైన పోరాటం కారణంగా రాజకీయ అవసరాల కోసం ఇష్టం లేకపోయినా తెలంగాణ ఇచ్చింది" అని కేసీఆర్ వివరించారు.

### అధికారాన్ని బాధ్యతగా తీసుకున్నాం..

ప్రజలిచ్చిన అధికారాన్ని పదవులు అనుభవించడానికి కాకుండా.. బాధ్యతగా తీసుకున్నామని కేసీఆర్ అన్నారు. ఎక్కడున్న తెలంగాణను ఎక్కడికి తీసుకెళ్లామో ప్రజలకు తెలుసునని, అనేక రంగాల్లో అవార్డులు వచ్చాయని, అద్భుతాలు సృష్టించామని తెలిపారు. అబద్ధాలు చెప్ప డంలో కాంగ్రెసను మించినోడు లేడని, ఇక్కడున్నోళ్లు చాలరన్నట్లుగా డూప్లికేట్ గాంధీలు ఢిల్లీ నుంచి దిగివచ్చి చప్పట్లు కొట్టి డ్యాన్యులు చేశారని విమర్శించారు. రైతుబంధు, పింఛన్లు పెంచుతామని మోసం చేశారని, ఆడపిల్లలు స్కూటీలు, విద్యార్థులకు రూ.5 లక్షల బ్యాంకు గ్యారెంటీ కార్డులు, కల్యాణలక్ష్మికి అదనంగా తులం బంగారం, పంటలకు రూ.500 బోనస్, రూ.2 లక్షల రుణమాఫీ.. ఇలా 420 హామీలు ఇచ్చి ఎగ్గొట్టారని మండిపడ్డారు. ఉచిత బస్సు పథకం పెడితే.. మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునేందుకే ఉపయోగపడుతోందన్నారు. కాంగ్రెస్ నేతలు తమపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. "మా అంత సిపాయిలు లేరని చెబితే.. జనం నమ్మిండ్లు, బోల్తా పడ్డరు. గల్లంతైండ్లు. ప్రజలను దగాచేసి, మంచిగున్న తెలంగాణను ఆగం చేసిండ్లు" అని ధ్వజమెత్తారు. పేదలన్నాక ఎక్కడో ఒకచోట గుడిసెలు వేసుకుంటారని, చిన్నగా ఇళ్లు కట్టుకుంటారని కేసీఆర్ అన్నారు. అలాంటి వారిని గుర్తించి తాము లక్షలాది ఇంటి పట్టాలు ఇస్తే ఇపుడు హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలగొట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే తెలంగాణను నంబర్‌వన్ స్థాయికి తాము తీసుకెళితే.. ఇప్పుడు 14వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన వారికి సమయం ఇవ్వాలనే తాను ఇన్నాళ్లూ మాట్లాడలేదని, ఇక అడగాల్సిన సమయం వచ్చిందని అన్నారు. భూముల అమ్మకం తప్పు కాదని, ప్రజలకు మేలు చేసేందుకు అమ్మవచ్చునని, కానీ.. ఏది అమ్మాలో, ఏది అమ్మకూడదు అనే విచక్షణ ఉండాలని కేసీఆర్ హితవు పలికారు. యూనివర్సిటీ భూములను ఎలా అమ్మేస్తారని మండిపడ్డారు. మంచి పథకాలను ఏ నాయకుడు పెట్టినా కొనసాగించాలని, కేసీఆర్ కిట్‌ను ఎందుకు బంద్ చేశారని ప్రశ్నించారు.

### పోలీసులూ.. మీ డైరీలో రాసుకోండి..

పోలీసులకు రాజకీయాలెందుకని కేసీఆర్ ప్రశ్నించారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, ఈ విషయాన్ని పోలీసు మిత్రులు తమ డైరీల్లో రాసుకోవాలని అన్నారు. బీఆర్ఎస సోషల్ మీడియా సైన్యంపై అడ్డగోలుగా కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20-30 శాతం కమీషన్లు తీసుకుంటోందని కేసీఆర్ ఆరోపించారు. స్వయంగా ఆర్థికమంత్రి వద్దకు వెళ్లిన కాంట్రాక్టర్లే ఈ విషయం చెబుతున్నారని అన్నారు. "కేసీఆర్.. అసెంబ్లీకి రా.. అంటున్నరు. పిల్లలు అడిగితేనే జవాబు చెప్పడంలేదు. 20 శాతం కమీషన్ తీసుకుంటున్నరని కేటీఆర్ అనగానే.. ఆర్థిక మంత్రి భుజాలు తడుముకున్నారు. అసెంబ్లీలో పెద్ద గోల పెడుతున్నారు" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

### ఆపరేషన్ కగార్ ఆపాలి..

కేంద్రంలో 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు 11 రూపాయలైనా ఇచ్చిందా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయ హోదా ఇచ్చారా? అని నిలదీశారు. పైగా తెలంగాణను ఉద్దేశించి ప్రధాని మోదీ ఎన్నోసార్లు తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ వ్యాఖ్యానించారని విమర్శించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీసగఢ్‌లో యువకులను, గిరిజనులను ఊచకోత కోస్తోందని, ఇది ధర్మం కాదని అన్నారు. బలముందని చంపుకొంటూ వెళ్లడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వంతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు ప్రతిపాదన పెడుతున్నారని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి.. ప్రజాస్వామ్యానికి అవకాశమిస్తూ మావోయిస్టులతో చర్చలు జరపాలని సూచించారు. ఈ మేరకు సభలో తీర్మానం పెడుతున్నానని, చప్పట్లతో ఆమోదం తెలపాలని సభికులను కోరారు. "మీ ఆమోదాన్నే తీర్మానంగా భావించి కేంద్రానికి లేఖ పంపుతాం" అని అన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే.. ఇంత పెద్దసంఖ్యలో సభకు కదలి వచ్చారంటే.. మీరు కూడా ఒక నిర్ణయానికి వచ్చారని అర్థమవుతోంది. అందరూ ధైర్యంగా ఉండండి.

మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం. చిరునవ్వులు చిందించే తెలంగాణను తయారుచేసుకుందాం" అని అన్నారు.

### ప్రభుత్వాన్ని మేమెందుకు పడగొడతాం?

"మీ ప్రభుత్వాన్ని మేమెందుకు పడగొడతాం? అలాంటి కిరికిరి పనులు మేం చేయబోం. ప్రజలు మీకు ఓట్లేశారు. ఆశించిన విధంగా పనిచేయకపోతే.. వారే వీపులు సాపు చేస్తారు" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో వేదిక ముందున్న కార్యకర్తలు సీఎం.. సీఎం అంటూ నినాదాలు చేయడంతో ఆయన చిరాకుపడ్డారు. ప్రసంగాన్ని ఆటంకపరుస్తున్నారంటూ వీళ్లు మన కార్యకర్తలేనా? అని కోపగించుకున్నారు. సాయంత్రం 6.58 గంటలకు ప్రసంగం ప్రారంభించిన కేసీఆర్ 7.58 గంటలకు ముగించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్వాగతోపన్యాసం చేయగా.. కేసీఆర్ ఒక్కరే రజతోత్సవ సభలో ప్రసంగించారు.

ప్రసంగం మొత్తంలో కాంగ్రెస్‌పై విమర్శలు తప్ప.. సీఎం రేవంత్‌రెడ్డి పేరునుగానీ, ఇతర నేతల పేర్లను గానీ ప్రస్తావించలేదు. కేసీఆర్ ప్రసంగానికి ముందు.. కశ్మీర్‌లో ఇటీవల ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారి ఆత్మశాంతి కోసం సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.






### ఉగ్రవాదుల దాడికి నిరసనగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## కొవ్వొత్తుల ప్రదర్శన

చౌటుప్పల్, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య): ఈనెల 22వ తారీఖున రోజున జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఆదివారం చౌటుప్పల్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు నిరసన కార్యక్రమం చేశారు. అసోసియేషన్ సభ్యులందరూ బంద్ చేసి సాయంకాలం చనిపోయిన పర్యాటకుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి అలాగే చనిపోయిన వారికి కొవ్వొత్తులు వెలిగించి వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా బిక్షం మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంపై ఉగ్రవాదం జరపడం సమంజసం కాదని భారత దేశ జనాభా కలిసికట్టుగా ఉంటే ఉగ్రవాదుల్ని తుద ముట్టించవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జిల్లా చంద్రం కార్యదర్శి సుంకి గణేష్ కర్నాటి శ్యామ్ పిల్లలమర్రి అశోక్ కర్నాటి శంకరయ్య పున్న సత్యనారాయణ జిల్లా బిక్షం యాదగిరి రామకృష్ణ గోశిక కరుణాకర్ రవి శేఖర్ లక్ష్మయ్య కిషన్ లాల్ ఇమ్మడి గణేష్ రాబిన్ సింగ్ దినేష్ తదితరులు పాల్గొన్నారు




అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి


రైతులకు ధైర్యం చెబుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి


తడిసిన ధాన్యమును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## రైతులు అధైర్య పడొద్దు.. ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- పంటల దిగుబడులకు అనుగుణంగా మార్కెట్ ను విస్తరిస్తాం
- అకాల వర్షానికి తడిసిన ధాన్యంను పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎవరు ఆధైర్య పడాల్సిన అవసరం లేదని మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలి పారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌లో అకాల వర్షానికి తడిసిన ధాన్యంను ఆదివారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పరిశీలించారు. ధాన్యం కొను గోళ్ళు ఎలా జరుగుతున్నాయని మండల తహ సీల్దార్ హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, మార్కెట్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ కార్యదర్శి వై రమేష్ లను అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడ కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ధాన్యం దిగుబడులు అధికంగా వస్తున్నా యని, అందుకు అనుగుణంగా మార్కెట్ యార్డ్ ను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్ ప్రాంగణంలో ధాన్యం ఆరబోయడానికి సీసీ సరిగ్గా లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నందున సీసీ (కాంక్రీట్ పనులను) పనులను చేయిస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు ఎండి గౌస్ ఖాన్, చప్పిడి సంజీవరెడ్డి, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు పబ్బు రాజు గౌడ్, పాశం సంజయ్ బాబు, సుర్వి నరసింహ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, బత్తుల విప్లవ్, మొగుదాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.







బస్సుల ర్యాలీని జండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

## బీఆర్ఎస్ రజితోత్సవ సభకు

# భారీగా తరలిన పార్టీ శ్రేణులు

చౌటుప్పల్, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య): వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజితోత్సవ భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే తీసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలలో పార్టీ జెండాలను ఎగురవేసి పెద్ద ఎత్తున బస్సులలో పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు గులాబీ మయమయ్యాయి.

చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ జెండాను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించి రజితోత్సవ సభకు తరలి వెళ్తున్న బస్సుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం, రాబోయే కాలంలో పార్టీ అభివృద్ధి ప్రణాళికలను వివరించడం కోసం ఈ సభ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

వరంగల్ సభకు తరలి వెళ్లిన వారిలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్ పి టి సి పెద్దిటి బుచ్చిరెడ్డి తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, సీని యర్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

- బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షురాలు ఎడారి కల్పన



చౌటుప్పల్,ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల మండలంలో ఆదివారం ఉదయం అకాల వర్షం కురవడం వల్ల రైతు కొనుగోలు కేంద్రాలలో త్రివ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మున్సిపాలిటీ అధ్యక్షురాలు ఎడారి కల్పనా అన్నారు రైతుల నుండి ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం బిజెపికి నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల అధ్యక్షులు కడారి కల్పన యాదవ్, మరియు కైరం కొండ అశోక్,అధ్యక్షతన చౌటుప్పల్ ధాన్యం మార్కెట్లో ధాన్యం పోసిన



రైతులకు పట్టాలు సరిగ్గా ఇవ్వకపోవడం మరియు కొందరికి అసలే పట్టాలు ఇవ్వకపోవడం వలన అకాల వర్షంతో పూర్తిగా తడచి పోయిందన్నారు.

పంట పొలాల నుండి రైతులు వరి ధాన్యం ఇక్కడికి తెచ్చి 15 రోజులు దాటుతున్న మ్యాచరు వచ్చిన వాటిని కూడా కొనుగోలులో జాప్యం చేయడంతో ఈ నష్టం వాటిల్లినది .

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు నష్టపోకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నది. మరి కొద్ది రోజులు ఈ అకాల వర్షాలు ఉన్నాయని తెలిసి కూడా పట్టాలు అందించకపోవడం కొనుగోలు చేయకపోవడం సంబంధిత అధికారులది తప్పుగా భారతీయజనతాపార్టీ భావిస్తుంది.

అందువల్ల ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చూచే బాధ్యత సంబంధిత అధికారులదే! మ్యాచరు వంక పెట్టి తడిసిన ధాన్యం కలర్ చేంజ్ అయిందని రైస్ మిల్ వాళ్లు తీసుకుంటా లేరని ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం రైతుల నుండి తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. రైతులకు సుత్తిలి, హమాలి కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్నది. అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల దగ్గర వసూలు చేస్తున్నది. ఈ తడిసిన ధాన్యం సందర్శన కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, కైరం కొండ అశోక్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేశం యాదవ్ ఊడుగు వెంకటేశం గౌడ్, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, దిండు భాస్కర్, వనం ధనంజయ రాధారపు సత్తయ్య కడవేరు పాండు తదితరులు పాల్గొన్నారు






## జామ్ ఉస్మానియా నందు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్,ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) పార్టీ వరంగల్‌లో జరుగుతున్న 25వ రజతోత్సవ సభను పురస్కరించుకొని ఆదివారం జామ్ ఉస్మానియా నందు మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసన సభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్, స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వరంగల్ లో జరిగే 25వ రజతోత్సవ సభను పురస్కరించుకొని ఆదివారం బౌద్ధనగర్ డివిజన్ పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్



బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు

## పహల్గం టెర్రరిస్టులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాము

**టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి) ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న**

**సికింద్రాబాద్, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, పహల్గంలో జరిగిన మారణకాండకు నిరసనగా మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి




తెలియజేస్తూ టెర్రరిస్టులను వెంటనే దేశం నుండి ఏరి వేయాలని కోరుకుంటూ కొవ్వొత్తులతో నిరసన తెలియజేస్తున్న టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి), ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయ్యాల భిక్షమయ్య, హైదరాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు యర్రంశెట్టి స్నేహ, రాష్ట్ర కార్యదర్శి పంతంగి సత్తయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సల్వాడి దుర్గయ్య, బొడ్డుపల్లి రాములు,మేకల సూరిబాబు తదితరులు హయత్ నగర్ లోని మహాత్మ సావిత్రి భాయ్ - జ్యోతిబా పూలే విగ్రహాల వద్ద గణమైన నివాళులు అర్పించారు.

## అమావాస్య సందర్భంగా నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**- అన్నవితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహణ**

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో అమావాస్య సందర్భంగా ఆదివారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని మంగళం కోరారు.




ఈ సందర్భంగా మధ్యాహ్నం 1 గంటలకు అన్నదాన కార్యక్రమం భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. దేవస్థాన కమిటీ మరియు స్థానికులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పూజారులు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవస్థాన కమిటీ సభ్యులు అన్నారు. "ప్రతి అమావాస్య నాడు మా దేవాలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతుంది. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం ఆనందదాయకం. ఈ రోజు జరిగిన అన్నదానం కార్యక్రమం కూడా భక్తుల సహకారంతో ఎంతో వైభవంగా నిర్వహించగలిగాం.

భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు.

# శివరాంపల్లిలో మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్ వీక్షణ

**- దేశభక్తి సందేశంతో మోదీ**

**పాహల్గాం దాడిపై మోదీ గట్టిన సందేశం**

**ఉగ్రవాదంపై దేశం ఐక్యమవ్వాలి: శివరాంపల్లిలో మన్ కీ బాత్‌లో మోదీ పిలుపు**

**గండిపేట్, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):**
రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని శివరాంపల్లిలోని ప్రజా భవన్‌లో డివిజన్ ప్రెసిడెంట్ బాబురావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మాన్‌కి బాత్" 121వ ఎపిసోడ్‌ను వీక్షించేందుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్, రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఘనంగా స్వాగతం పలుకుతూ పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి



మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా మన్ కి బాత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ... పాహల్గాం ఉగ్ర దాడి తరువాత ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోందని మాన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ అన్నారు. ఈ ఘటన పై దేశమంతా ఎంతో బాధపడుతోంది ఉగ్రవాదం పై పోరులో 140 కోట్ల మంది భారతీయులే మన బలం అంత కలిసి కట్టుగా పోరాడుదాం అన్నారు ప్రపంచం మొత్తం మన వైపే ఉందన్నారు. దాడి వెనక ఉన్న వారికి కట్టిన శిక్ష తప్పదన్నారు బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్న నన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, ప్రభాకర్, కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బొక్కబాల్ రెడ్డి, ఎస్. విజయ్ కుమార్, కాడేంసుధాకర్, జోగిరవి, రాచూరి రాజశేఖర్, సోల్కర్ రెడ్డి,ఎన్ జగన్, సత్యనారాయణ, బాబురావు, అడికె జనార్దన్, సులిగె వెంకటేష్, కిరణ్ చారి, నాగేష్ యాదవ్,హరి కిషన్, రవి కాంత్ రెడ్డి, ఎస్ విటల్, బండారి బాలకృష్ణ, బిక్షపతి యాదవ్,సందీప్ ముదిరాజ్, కోరని క్రాంతి, రాహుల్ రెడ్డి, రావుల భాస్కర్, మురళీధర్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, కోవాకుల బాబు, రాకేష్ గౌడ్, పద్మావతి, ఉమా,అనురాధ,ఎడ్లకాడి రవి తదితరులు పాల్గొన్నారు.

## నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరానికి అనూహ్య స్పందన

**- మే 1 వ తేదీ నుండి శిక్షణ తరగతులు ప్రారంభం**

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మే 1 నుండి మే 30 వరకు ప్రతీ ఆదివారం ఉచిత కంప్యూటర్ శిక్షణా శిబిరం నిర్వహించబడుతోంది. ఈ శిక్షణ శిబిరానికి విద్యార్థులు, ఉద్యోగార్థులు, అలాగే గృహిణులు ప్రాచుర్యంతో స్పందిస్తూ ముందుగా తమ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారు.

ఈ శిక్షణా శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి తెలిపారు. మా క్లబ్ ఎప్పటికప్పుడు యువత అభివృద్ధికి పని చేస్తోంది. ఈ శిక్షణా శిబిరం ద్వారా భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ పరిజ్ఞానం అందించాలన్నదే



మా ఉద్దేశం. కంప్యూటర్ యుగంలో ప్రతి ఒక్కరికీ కనీస సాంకేతిక పరిజ్ఞానం అవసరం. ఈ నేపథ్యంలోనే ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది" అని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణలో బేసిక్ కంప్యూటర్ అవగాహన, టైపింగ్ మరియు రైటింగ్ స్కిల్స్, అలాగే సి లాంగ్వేజ్ వంటి ముఖ్యమైన అంశాలను నేర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రాక్టికల్ శిక్షణతో పాటు ప్రతి శిక్షణార్థికి తగిన మార్గదర్శకత్వం అందించ బడుతుందని వారు స్పష్టం చేశారు. తద్వారా, సమాజంలోని యువత, గృహిణులు మరియు ఆత్మనిర్భరత కోరే ప్రతీ ఒక్కరికీ ఇది ఒక మంచి అవకాశం కావచ్చని నిర్వాహకులు తెలిపారు. అవసరమైన వారు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మానవ సేవే మాధవ సేవా డైరెక్టర్ హేమలత , లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జెండా ఆవిష్కరణ

**ఎల్ బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రటరీ పల్లె అజయ్ కుమార్ ముదిరాజ్**

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెలు జితేందర్ రెడ్డి పిలుపు మేరకు ఎల్ బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రటరీ పల్లె అజయ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎల్ బి నగర్ వార్డ్ ఆఫీస్ ముందు సేవాదల్ నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర సేవాదల్ జనరల్ సెక్రటరీ బండి సురేందర్, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ పోగాకు రమాకాంత్ రావు పాల్గొన్నారు. అనంతరం పల్లె కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ సేవాదళ్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎల్బీనగర్ కాంగ్రెస్ సేవాదళ్ టీం శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ అశ్రాఫ్ అలీ, వైస్ ప్రెసిడెంట్ ఎండీ గౌస్, ఎల్ బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదల్ వైస్ ప్రెసిడెంట్ జి స్వామి ముదిరాజ్, కొత్తపేట డివిజన్ సేవాదల్ ప్రెసిడెంట్ ఎండీ యూసుఫ్ భాయ్, కొత్తపేట సేవాదళ్ జనరల్ సెక్రటరీ ఇటికలా నగేష్, హస్తినాపురం డివిజన్ ప్రెసిడెంట్ నవీన్, యజి భగవాన్ దాస్ ,హయత్ నగర్ ప్రెసిడెంట్ ఫహీం, చైతన్యపూరి డివిజన్ ప్రెసిడెంట్ వినీత,జనరల్ సెక్రటరీ గణేష్,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు.








## పొదుపు సంఘాల ప్రోత్సాహంతో మహిళా శక్తికి నూతనోత్సాహం: ప్రకాష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):**
పొదుపు సంఘాల ప్రోత్సాహంతో మహిళా శక్తికి నూతన నోత్సాహంమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో గణేష్‌నగర్ లోని శ్రీ గణేష్ పొదుపు సహాయక సహకార పొదుపు సంఘం (పరిమిత) 25వ వార్షికోత్సవాన్ని ఆదివారం టీ.ఎన్.జి.ఓ.ఎస్ కాలనీ అమ్మ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ గారు హాజరై, మాట్లాడుతూ..ఇలాంటి పొదుపు సంఘాలు సామాజిక ఆర్థిక అభివృద్ధికి బలం చేకూరుస్తున్నాయి. మహిళలు స్వయం ఉపాధిలో ముందుకు రావడానికి ఇలాంటి సంఘాలు ఎంతో దోహద పడుతున్నాయి. 25 ఏళ్లపాటు నిబద్ధతతో కొనసాగుతున్న ఈ సంఘం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోంది, అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, కార్యదర్శి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల నుండి బీ.ఆర్.ఎస్. సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**మొయినాబాద్, మున్సిపాలిటీ 27(వార్తా వేదిక సూర్య):**
కేసిఆర్ పరిపాలన గ్రామాలతో పాటు మున్సిపాలిటీలలో ఆదర్శంగా ఉందని ప్రజలు కేసిఆర్ పరిపాలన కోరుకుంటున్నారని సర్పంచ్ల సంఘం జిల్లా మాజీ కార్యదర్శి కొత్తపల్లి రాఘవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. వరంగల్ కేసిఆర్ సభకు ఆదివారం గ్రామ గ్రామాల నుంచి భారీగా తరలివెళ్లారు ఈ సందర్భంగా చిలుకూరు బాకారం పెద్దమంగళారం హిమాయత్ నగర్ అజీజ్ నగర్, బాకారం, ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాలు ఆవిష్కరించిన నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి తరలివెళ్లారు. దీంతో గ్రామాల్లో గులాబీ మయంగా మారింది. జెండా పండుగతో నాయకులు, కార్యకర్తలు గ్రామాల ప్రజలతో పండుగ ఉత్సవాన్ని జరుపుకున్నారు.



ఈ కార్యక్రమంలో , సీనియర్ నాయకుడు జే, అఖిల భారత రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్, మండల జనరల్ సెక్రెటరీ నరసింహ గౌడ్, శ్యామ్ రావు, శ్రీహరియాదవ్, విలేజ్ అధ్యక్షుడు రామ్ చందర్ ముదిరాజ్,నాయకులు, కార్యకర్తలు జెండా పండుగ నిర్వహించుకోని భారీగా తరలివెళ్లారు.

## మోడీ నేతృత్వంలో దేశం ముందుకు సాగుతోంది

**- డివిజన్ యువజన నాయకుడు రమేష్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):**
రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్లో ఆదివారం నిర్వహించిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ మన్ కి బాత్" 121వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ యువజన నాయకులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మన్‌కి బాత్ దేశ యువతకు మార్గదర్శకంగా నిలుస్తోంది. సామాజిక విలువలు, దేశ అభివృద్ధి పట్ల యువతలో చైతన్యం పెంచే కార్యక్రమంగా ఇది రూపుదిద్దుకుంది. మోడీ నేతృత్వంలో దేశం ముందుకు సాగుతోందన్నారు. మైలర్ దేవ్ పల్లిలో కూడా పార్టీ కార్యకర్తలు సమష్టిగా ప్రతి మన్‌కి బాత్ కార్యక్రమాన్ని జరుపుకుంటు



న్నారు. ఇది మనందరికీ గర్వకారణం అని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వెంకట్ రమణ గుప్తా, గోపాల్ నాయక్, రాజుస్వామి, శంకర్, మధుసూదన్, కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నేతలు

**పెద్ద శంకరంపేట్,ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** వరంగల్లో నిర్వహిస్తున్న బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద శంకరపేట మండల వ్యాప్తంగా బి ఆర్ ఎస్ నేతలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం భూపాల్ రెడ్డి సమక్షంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు పలు వాహనాలలో భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు.

# నూతన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి ఘన సన్మానం

### - టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్



**మునుగోడు, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** శాసనసభ ఎమ్మెల్యే కోటాలో నూతన ఎమ్మెల్సీగా నియమితులైన నెల్లికంటి సత్యం ఆత్మీయ అభినందన సభ మునుగోడులో పాల్గొని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యం ని ఎమ్మెల్సీగా నియమించడం హర్షించదగ్గ విషయమని సత్యం విద్యార్థి దశ నుండి కమ్యూనిస్ట్ భావజాలంతో ఏ పదవి ఆశించకుండా కష్టపడ్డా సత్యం నీ కమ్యూనిస్ట్ పార్టీ అధిష్టానం గుర్తించడం గొప్ప పరిణామం అన్నారు యే పార్టీ అయిన పార్టీ కోసం పని చేసిన కార్యకర్తను గుర్తిస్తుంది అనడానికి సత్యం గారి ఎన్నికే నిదర్శనం అన్నారు ఈ కార్యక్రమంలో నాంపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు అప్పనబోయిన ఏడుకొండల యాదవ్, సైదులు, పంగ కొండయ్య, వస్త్య రమేశ్ నాయక్ మరియు కమ్యూనిస్టు నాయకులు కొన్రెడ్డి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ వీక్షించిన మోత్కూరు బా.జ.పా నేతలు

**మోత్కూరు, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఆదివారం నాడు నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమంలో మోత్కూరు పట్టణ బా.జ.పా. నాయకులు వీక్షించారు. ఈ మాన్ కీ బాత్ కార్యక్రమంలో నరేంద్రమోడీ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాద దాడి సంఘటన భారతదేశం లోని 1.40 కోట్ల ప్రజలను హృదయాలను కలచివేసిందని,. ఇలాంటి సంఘటనలు దేశంలో జరగడం ఎంతో బాధాకరమన్నారు.కాశ్మీర్ లో కుంకుమ పువ్వు పంట ఉత్పత్తి పెరిగి ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న ఈ సమయంలో ఈ దూరదృష్టకరమైన విషయమని పేర్కొన్నారు., ఉగ్రవాదుల దాడి పై పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్తామని తమ సందేశంలో నరేంద్ర మోడీ పేర్కొన్నట్లు



మోత్కూరు పట్టణ బా.జ.పా. నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు బా.జ.పా. పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల ,తుంగతుర్తి నియోజకవర్గం కోకన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ రైల్వే బోర్డు నెంబర్ కొనతం నాగార్జున్ రెడ్డి ,మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్ ,మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య మన్ కి బాత్ మోత్కూరు పట్టణ కన్వీనర్ జినుకుల దశరథ, పట్టణనాయకులు సజ్జనం మనోహర్, కందుకూరి ప్రకాష్ ,చేకూరి మల్లేశం, మరాఠీఅంజయ్య ,విజయలక్ష్మి ,వట్టేపు భారతమ్మ, రాములు, పోచం జయమ్మ, కనకమ్మ,,మధు సోమేశ్వరి, ఎడ్లరాము ,తీగల శ్రీధర్ గౌడ్ ,అన్నెపు సత్యనారాయణ ,జక్క మోహన్ రెడ్డి ,వెంకన్న ,శ్రీను లతో పాటు పట్టణంలోని వివిధ బూత్ లలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## జమ్మూకాశ్మీర్‌లో అమాయక పర్యాటకులను

# కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### - బీసీ రిజర్వేషన్ సాధన సమితి డిమాండ్




**మోత్కూరు, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** జమ్ము కశ్మీర్ లో పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. జమ్ము కశ్మీర్ అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని నిరసిస్తూ ఆదివారం నాడు మోత్కూరులో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుంచి శ్రీకాంతాచారి ( చెరువుకట్ట) వరకు క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చూడటానికి వెళ్ళిన అమాయక ప్రజలపై కాల్పులు జరిపి కిరాతకంగా ఉగ్రవాదులు చంపడం పిరికి పంద చర్య అని పేర్కొన్నారు. భవిష్యత్ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు బయ్యని, రాజు,, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి , నాయకులు లింగంపల్లి రఘువర్ధన్ రావు, సజ్జనం మనోహర్ , మహమ్మద్ మజీద్, కందుకూరి యాదగిరి, ఎడ్ల రాము, తాటి కర్ణాకర్, వట్టెపు రాములు, కన్నెబోయిన సతీష్ ,పసుల అంజయ్య, గొలుసుల శ్రీను, చిన్నారులు బుర్ర పృద్వీక, బుర్ర తేజశ్రీ, మహ్మద్ సమీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో

# కూరెళ్ళ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకుల చేరికలు

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఆత్మకూరు మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మరియు నాయకులు

ఆత్మకూరు తాజా మాజీ వైస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య కూరెళ్ళ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాష బోయిన సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కూరెళ్ళ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన 23మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో ఈరోజు చేరడం జరిగింది.

పార్టీలో చేరిన వారు కప్పల నరసయ్య కొమ్ము సురేష్ నార్కట్టపెల్లి రవి కూరెళ్ళ రమేష్ నార్కట్పపల్లి సహదేవ్ నిమ్మల నరసింహ నార్కెట్పల్లి రవి శ్రీను భాష బోయిన మల్లయ్యనర్కాటపెల్లి రవి కూరెళ్ళ మచ్చగిరి జోగు సాయిలు నర్కాటపెల్లి మల్లయ్య నర్కాటపెల్లి రవి బూర్గు నర్సయ్యగడ్డంయాదగిరి. ఉప్పల కిష్టయ్య.



మేకల కిష్టయ్య ,ఆంబోజు సత్తయ్య చేరారు వీరి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఘనగాని శ్రీనివాస్ ఎండి మొగులాన్ కే.రవి బి. లింగం డాక్టర్ లక్ష్మయ్య,ఎన్.స్వామి, బి.వెంకటయ్య,ఉప్పల నరసయ్య నాయకులు ఉన్నారు.

# వక్ఫ్ బోర్డు చట్ట సవరణ జన జాగరణ అభియాన్ అవగాహన కార్యశాల

### ముఖ్యఅతిథిగా భువనగిరి జిల్లా కో కన్వీనర్ కస్తూరి మాధురి చంద్ర

### మండల కన్వీనర్ జోరుక ఎల్లేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**మోటకొండూరు, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** మోటకొండూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వక్ఫ్ బోర్డు మండల కన్వీనర్ జోరుక ఎల్లేష్ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ జన జాగరణ అభియాన్ అవగాహన కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి జిల్లా కోకన్వీనర్ కస్తూరి మాధురి చంద్ర పాల్గొని వక్ఫ్ బోర్డు చట్టసవరణ గురించి చట్ట సవరణల వల్ల పేద ప్రజలకు పేద ముస్లింలకు జరిగే మేలు గురించి అవగాహన కల్పించి ముందు చేయవలసిన కార్యక్రమాల గురించి కార్యకర్తలకు మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు.




ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్లు అనంతుల పాండురంగారెడ్డి, భూమండ్ల సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ తండ కృష్ణ గారు, జిల్లా నాయకులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, ఆలేటి నాగరాజు, దండు అధ్యక్షులు రేగు ఉపేందర్, పైళ్ల వెంకటరెడ్డి, గాజుల బంగారిగౌడ్, చాడ కొండల్ రెడ్డి, భూమండ్ల మురళి, రేగు శ్రీశైలం, సీసా వంశీ, గుర్రాల కుమార్, పేరబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఉపేందర్, బాల్ద నరసింహ, పల్ల జితేందర్ రెడ్డి, గాజుల ప్రవీణ్, శనిగారం ప్రదీప్, చాడ రజిత, సుల్తాన్ మహేందర్ బూత్



# మృతుని కుటుంబానికి కేంచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహకారం

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రం రాం నగర్ కాలనీ కి చెందిన బిఆర్ఎస్ నాయకులు కురుమ సంఘం అధ్యక్షులు మజ్జిగ రాంబాబు తండ్రి మజ్జిగ నర్సయ్య అనారోగ్యంతో శనివారం నాడు మధ్యాహ్నం మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి మృతుడు మజ్జిగ నర్సయ్య పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి కేఎచ్ఆర్ ఫౌండేషన్ తరపున 5000 రూపాయల ఆర్థిక సహకరాన్ని అందచేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న జిల్లా నాయకులు కోరే భిక్షపతి మహిళ మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ కొండపల్లి అబ్బ సాయిలు బొంబాయి నరసయ్య కోరే అయాలం మజ్జిగ నరేష్ కోరి శీను ఎండి హైమద్ యాస మహేందర్ గడ్డం సతీష్ పంజాల రాజు లోడి ప్రదీప్ మజ్జిగ మల్లయ్య నాతి బిక్షపతి తదరులు పాల్గొన్నారు.






## అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం

**వలిగొండ, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఉదయం కురిసిన అకాల భారీ వర్షానికి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని నిల్వ చెందిన ధాన్యం తడిసి నీటిపాలయ్యింది. ప్రభుత్వ అధికారులు వెంటనే తడిసిన ధాన్యం కొనుగోళ్లు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులు నిల్వ చెందిన ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ సందర్భముగా అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా కొనుగోళ్లు చేయాలని పలువురు రైతులు ప్రభుత్వ అధికారులను కోరారు.

## "అరేగూడెం"లో భా.రా.స.జెండా ఆవిష్కరణ

**మోత్కూరు, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** భారత రాష్ట్ర సమితి (బా.రా.స)25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అరేగూడెంలో ఆపార్టీ జెండా"ను బా.రా.స.గ్రామశాఖ అధ్యక్షులు కొనతం మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి, బా.రా.స.మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




పనకబండలో...మోత్కూరు మండలంలోని పనకబండ గ్రామంలో బా.రా.స.25 వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ జెండా"ను బా.రా.స.మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి, మండల నాయకులు గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్ బత్తిని తిరుమల్లేష్, పొన్నెబోయిన మత్స్య గిరి, లోతుకుంట స్వామి, బత్తిని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన గౌడ యువజన సంఘం కమిటీ ఎన్నిక

**మోటకొండూరు,ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** మూటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో నూతన గౌడ యువజన సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బబ్బురి మనోజ్ కుమార్, ఉపాధ్యకులుగా నల్లమాస మనోజ్ కుమార్, ఆలేటి నవీన్, జనరల్ సెక్రటరీగా నల్లమాస ప్రవీణ్, సెక్రటరీ



బబ్బురి మధు, ట్రెజరర్ శిగ సుధాకర్, కల్చరల్ కోఆర్డినేటర్ గా శిగ శ్రీనాథ్, కోల భాను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రంగు జాంగిర్, కోల భువన్, బాలాజీ ,సంఘం గౌరవ సభ్యులుగా మల్లం శ్రీనివాస్, శిగ సాయి, శివ దయాకర్, మాటూరి నాగరాజ్, రంగు మహేష్, సంఘం ముఖ్య సలహాదారులుగా యావగాని వెంకటేష్, నల్లమాస శివ, నల్లమాస మహేష్ బబ్బురి సాయినాథ్, కోల భరత్ లను గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 27/04/2025, ఆదివారం**

### శ్రీస్వామి వారి ఆదాయము రూ: 34,93,088/-

**శ్రీ స్వామి వారికి 1450 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 72,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 2,07,850/- |
| కైంకర్యములు | - | 1000/- |
| సుప్రభాతం. | - | 24,800/- |
| బ్రేక్ దర్శనం. | - | 2,34,300/- |
| వ్రతాలు | - | 52,800/- |
| వాహన పూజలు | - | 7,900/- |
| VIP దర్శనం | - | 5,40,000/- |
| ప్రచారశాఖ | - | 25,820/- |
| పాతగుట్ట | - | 52,020/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 4,67,500/- |
| యాదఋషి నిలయం | - | 1,68,926/- |
| సువర్ణ పుష్పార్చన | - | 93,316/- |
| శివాలయం | - | 15,100/- |
| శాశ్వత పూజలు. | - | Nill |
| పుష్కరణి | - | 1,700/- |
| ప్రసాదవిక్రయం | - | 15,00,030/- |
| లాకర్స్ | - | 340/- |
| అన్నదానం | - | 27,186/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | Nill |









# ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి-సిపిఎం

**వలిగొండ, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):**



ఆదివారం కురిసిన అకాల వర్షం కారణంగా మండలంలో ఐకెపి, సింగిల్ విండో కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం కారణంగా మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ఐకెపి,సింగిల్ విండో కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం తడిసి ముద్ద యిందని, దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిదంగా కొనుగోలు కేంద్రాల్లో సరిపడ టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచి భవిష్యత్తులోనైనా దాన్యం తడవకుండా ధాన్యానికి రక్షణ కల్పించాలని, ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని, లారీల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రైస్ మిల్లర్ల మధ్యన ప్రభుత్వం మధ్యన ఎలాంటి సమస్యలు లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# వక్ఫ్ బోర్డు వల్ల పేద ముస్లింలకు అన్యాయం జరుగుతుంది

### -బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన వక్ఫ్ బోర్డు సంబంధించి కార్యాశాల నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు వల్ల పేద ముస్లింలకు అన్యాయం జరుగుతుందని 80% వక్ఫ్ భూములు ముస్లింల నాయకులు చేతిలో ఉన్నాయని



వక్ఫ్ చట్టం అడ్డం పెట్టుకొని ఎంఐఎం మరియు కాంగ్రెస్ నాయకులు బాగుపడు తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్ భూత అధ్యక్షులు లోడ్ వెంకటయ్య యాస వెంకట్ రెడ్డి లోడి బద్రి రాగటి మచ్చ గిరి మెట్టు కృష్ణారెడ్డి మండల నాయకులు సాయి రెడ్డి చంద్రారెడ్డి బూడిది నరసింహ బబ్బురి శివలింగం ఆకుల సత్తయ్య గజ్జెల్లి మధు స్వప్నవిస్ నరసింహారావు కోరే లక్ష్మణ్ బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్ పసుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను వాడవాడన నిర్వహించాలి

### - సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు

**రామన్నపేట, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** పని గంటల పోరాటాల ప్రతీక మేడే వారోత్సవాలను వాడవాడనా వీధి వీధినా ఘనంగా నిర్వహించాలని సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు అన్నారు. ఆదివారం స్థానిక సీఐటీయూ మండల కార్యాలయంలో సీఐటీయూ మేడే వారోత్సవాల జయప్రదంకై మండల ముఖ్య నాయ




కులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చికాగోలో చిందిన రక్తంతో పనిగంటల పోరాటం ఫలించి ప్రపంచం వ్యాప్తంగా జరుపుకోవటం జరుగు తుందని మండల వ్యాప్తంగా అన్ని వర్గాల కార్మికులు మేడే సందర్భంగా వాడ వాడన అరుణ పథకాన్ని ఆవిష్కరించి ర్యాలీలు నిర్వహించాలని కార్మికులంతా పాల్గొనా లన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,బందెల బిక్షం,నకిరేకంటి రాము, బూడిద బిక్షం, వంగాల మారయ్య,గాదె ఎల్లయ్య,బూడిద మారయ్య,వడ్లకొండ రమేష్ ల్,జినుక లింగయ్య, ఉప్పునూతల నర్సింహా,బొడ్డు సాలయ్య,మత్యగిరి, మంటే అంజయ్య, గాదె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బలగాల అధీనంలో కర్రెగుట్టలు

(మొదటి పేజీ తరువాయి)

మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా, వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది. రుద్రారం పొడవునా ఉన్న కర్రెగుట్టలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడపడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటివరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా విస్తృత ప్రచారం సాగినప్పటికీ అధికారులు నిర్ధారించలేదు.

# వాటర్‌ప్లాంట్ మరమ్మతులకు సుమారు లక్ష రూపాయల పరికరాలను అందించిన యేల్లంల సంజీవ రెడ్డి ఫౌండేషన్

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యేల్లంల సంజీవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన స్థానిక నాయకులు ప్రజలు

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రం ఇంద్రానగర్ కాలనీలోని ప్రజల దాహార్తి తీర్చేందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యేల్లంల సంజీవ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ఇటీవల పలు మార్లు మరమ్మతులకు రావడంతో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ వాటర్ ప్లాంట్ దాత యేల్లంల సంజీవరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సంజీవ రెడ్డి స్పందించి లక్ష రూపాయల విలువైన సామాగ్రి ఇవ్వడంతో మరమ్మతు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థానికులు సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్ ,నాయకులు ఉగ్గె నరేష్, ఎలిమినేటి మురలీకృష్ణ, నోముల కృష్ణమూర్తి గుండేగాని కిరణ్, లోడి రాజు, తదితరులు పాల్గొన్నారు.



# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**వలిగొండ, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.

ఆదివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ, కార్పొరేట్ శక్తులకు, దారధత్తం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల సామాజిక న్యాయం దెబ్బతింటుందని, రిజర్వేషన్లు రద్దు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్మికులు పోరాడి సాధించు కున్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి, 4లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి మే 20 జరిగే దేశవ్యాప్త



సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్కపల్లి సురేందర్, కొండే నరసింహ, రాములు, ఎడవెల్లి ఎల్లమయ్య, రాములు, రేణుక, శ్రీరాములు, తాళ్ల సత్తయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 28న సిపిఎం ఆధ్వర్యంలో మహాధర్నాను జయప్రదం చేయండి

### సిపిఎం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపు

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై ఏప్రిల్ 28 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. ఆదివారం రోజు నా సిపిఎం మండల పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య గారి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమా వేశంలో బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు,ప్రజలు పాదయాత్రగా చేరుకొని, జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యల సాధనకై మహా ధర్నా చేయడం జరుగుతుంది. ప్రజా సమస్యలపై పాలకులకు సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నవి పాలకులు మారుతున్న పాలనా తీరు మారడం లేదని, ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన పనులను ఏళ్ల తరబడి నాన్చుతున్నారని విమర్శించారు. జిల్లాలో బస్వాపురం, గంధ మల్ల, ప్రాజెక్ట్ లు నిర్ణీత గడువులో పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలి అని డిమాండ్ చేశారు జిల్లాలో గత 10 ఏళ్లలో ఏ ఒక్కరికి ఇంటి స్థలాలు




ఇవ్వలేదు ఈ ప్రభు త్వమైనా ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇండ్లు కట్టిస్తారని అని ఎదురు చూసిన ప్రజలకు మొండిచేయి ఎదురవుతున్న పరిస్థితి ఉంది. ఎన్నికల్లో హామీలు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. ఇందిరమ్మ ఇండ్లలో,ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యాన్ని నివారించి ప్రభుత్వ అధికారులే అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల కమిటీ సభ్యులు గడ్డమీది నరసింహ తలారి మాతయ్య తూటి వెంకటేశం ఆవుల కలమ్మ కడియాల నాగులు గుండెబోయిన వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# అట్టారి మీదుగా 509 మంది పాక్ జాతీయుల నిష్క్రమణ

**పంజాబ్:** పాకిస్తాన్‌కు చెందిన 12 కేటగరీల స్వల్పకాలిక వీసాదారులకు దేశం వీడివెళ్లేందుకు గడువు ఆదివారం ముగియగా శుక్రవారం నుంచి మూడు రోజుల్లో తొమ్మిది మంది దౌత్యవేత్తలు, అధికారులతో సహా 509 మంది పాకిస్తానీ జాతీయులు అట్టారి వాఘా సరిహద్దు మీదుగా భారత్ నుంచి నిష్క్రమించినట్లు అధికారులు వెల్లడించారు. పంజాబ్‌లో గల ఆ అంతర్జాతీయ సరిహద్దు మీదుగా 14 మంది దౌత్యవేత్తలు, అధికారులు సహా 745 మంది భారతీయులు పాకిస్తాన్ నుంఇ తిరిగి వచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు ఈ నెల 22న పర్యాటకులు సహా 26 మందిని హతమార్చిన



తరువాత 'దేశం వీడివెళ్లండి' అని పాకిస్తానీ జాతీయులకు ప్రభుత్వం నోటీస్ జారీ చేసింది.

ఆదివారం అట్టారి వాఘా సరిహద్దు మీదుగా తొమ్మిది మంది దౌత్యవేత్తలు, అధికారులతో సహా 237 మంది పాకిస్తానీ జాతీయులు భారత్‌ను వీడి వెళ్లారని, శనివారం 81 మంది, శుక్రవారం 191 మంది పాకిస్తానీ జాతీయులు అలా వెళ్లిపోయారని అధికారులు 'పిటిఐ'తో చెప్పారు. కొంత మంది పాకిస్తానీలు విమానాశ్రయాల ద్వారా కూడా దేశం వదలి వెళ్లి ఉండవచ్చునని, అయితే, పాకిస్తాన్‌తో భారత్‌కు నేరుగా విమాన సర్వీసుల అనుసంధానం లేనందున వారు ఇతర దేశాలకు వెళ్లి ఉండవచ్చునని అధికారులు తెలిపారు.

# హైదరాబాద్‌లో పాకిస్తానీయులకు లీవ్ ఇండియా నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లిపోవాలని డిజిపి డాక్టర్ జితేందర్ ఆదేశాలు జారీ చేశారు. షార్ట్ టర్మ్ వీసాలు ఉన్నవారు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. ఇమ్మిగ్రేషన్ అధికారులు అందించిన వివరాల ప్రకారం హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 230 మంది ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.

వీరిలో సిటీ కమిషనరేట్ పరిధిలో పాతబస్తీలోని వివిధ ప్రాంతాల్లో 156 మందికి పైగా నివాసం ఉంటున్నట్లు తెలిసింది. ఇందులో లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ సహా ఇతర వీసాలు కలిగి ఉన్న వారి కోసం పోలీసులు గాలిస్తు న్నారు. పాకిస్తాన్‌లో నివాసం ఉంటున్న కుటుంబ సభ్యులు, బంధువుల వివరాలతో డేటాను రికార్డ్ చేస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ అధికారుల అందిం చిన పాకిస్తానీయుల డేటా ఆధారంగా ఆయా అడ్రసుల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. స్థానిక పోలీసులు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది వివరాలు సేక రిస్తున్నారు. ఈ క్రమంలోనే వీసా గడువు ముగిసినప్పటికీ అక్రమం గా నివాసం ఉంటున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సోమవారం నుంచి సోదాలు తీవ్రతరం చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. పర్మినెంట్ వీసాలు కలిగి ఉన్న వారి పాస్‌పోర్టులపై స్టాంపింగ్ ఆధారంగా వారి ట్రావెల్ హిస్టరీని సేకరించనున్నారు.

ఈ క్రమంలోనే ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు (ఎఫ్ఆర్ఆర్ఒ) రికార్డుల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. పర్మినెంట్ వీసాలపై వచ్చిన వారు ప్రస్తుతం ఎలాంటి పనులు చేస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితులు, పాస్‌పోర్టులపై స్టాంపింగ్ సహా ప్రయాణ వివరాలను తెలుసుకుంటున్నారు. దీంతో పాటు పాకిస్తానీయులను దేశం నుం చి పంపించేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించే విధి విధానాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఓ పోలీస్ ఉన్నతాధికారి వెల్లడించారు. రోహింగ్యాలపై కూడా నిరంతర నిఘా కొనసాగు తోందని స్పష్టం చేశారు.

# పహల్గాం కేసు ఎన్ఐఎకు..

(మొదటి పేజీ తరువాయి)

లభించే చిన్న ఆధారాన్నీ జాగ్రత్తగా సేకరిస్తున్నారు. ఈ దాడికి పాల్పడిన ఉ గ్రవాదులను పట్టుకునేందుకు భద్రత బలగాలు ఇ ప్పటికే కాశ్మీర్ లోయలో గాలింపు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా గతం లో ప్రకటించిన పది మంది ఉగ్రవాదులకు చెందిన ఇళ్లను అధికారులు కూల్చివేశారు.

### కీలకంగా మారిన వీడియో సాక్ష్యాలు

పహల్‌గామ్ దాడికి సంబంధించి దర్యాప్తు సంస్థల కు కీలక వీడియో ఒకటి లభ్యమైంది. పర్యాటకుల కు రీల్స్, వీడియోలు చిత్రీకరించే ఓ వీడియోగ్రాఫ ర్ తీసిన దాడికి సంబంధించిన క్లిప్పింగులు దర్యాప్తునకు కీలకంగా మారనున్నాయి. వీడియో గ్రాఫ ర్ ఉగ్రవాదుల మారణకాండను మొత్తం ఓ చెట్టుపై నక్కి పూర్తిగా చిత్రీకరించాడు.

దాన్ని ఎన్ఐఎ సంపాదించింది. ఉగ్రవాదులు రెండు గ్రూపులుగా వీడిపోయి దారుణానికి పాల్పడినట్లు వీడియోను బట్టి స్పష్టమైంది. తొలుత ఇద్దరు ఉగ్రవాదులు పలువుని పట్టు కుని ముస్లిం మతాచారాన్ని అనుసరించాలని ఆదేశించినట్లు, పాటించని నలుగురిని అక్కడికక్కడే కాల్చి చంపినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.

# పహల్గాం ఉగ్ర దాడితో దేశ ప్రజల రక్తం మరుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

దేశ ప్రజల ఐకమత్యం, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావమే మనకున్న అతి పెద్ద బలం, ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఈ ఐక్యతే ఆధారం" అని మోదీ పేర్కొన్నారు. ఈ సమయంలో ఒక దేశంగా మనందరం బలమైన సంకల్పశక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ ఉగ్రదాడి తర్వాత.. దేశప్రజలందరూ ముక్తకంఠంతో మాట్లాడడాన్ని ప్రపంచమంతా ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. వివిధ దేశాల నేతలు తనకు ఫోన్ చేసి మాట్లాడారని, లేఖలు రాశారని, సందేశాలు పంపారని.. అందరూ ఈ నీచమైన దాడాని తీవ్రంగా ఖండించారని, బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలిపారని మోదీ వెల్లడించారు.

### యుద్ధానికి సిద్ధం.. కాల్పులు.. కూల్చివేతలు..

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్ 'అణు'బీరాలు పలుకుతున్న వేళ.. భారత నౌకాదళం అరేబియా సంద్రంలో మన యుద్ధనౌకల సన్నద్ధతను మరోసారి పరీక్షించుకుంది. యుద్ధనౌకల నుంచి.. పలు నౌకా విధ్వంసక క్షిపణులను విజయవంతంగా ప్రయోగించింది. సముద్ర జలాల్లో ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎలాగైనా దేశ ప్రయోజనాలను కాపాడేందుకు సిద్ధంగా ఉన్నామంటూ నౌకాదళం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఐక్యతలోనే బలం ఉందని మరో పోస్టులో పేర్కొంది. భారత సైన్యం కూడా.. "ఎల్లప్పుడూ సిద్ధం, నిరంతరం అప్రమత్తం" అంటూ ఒక పోస్టు చేసింది. మరోవైపు.. కశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం తనిఖీలు, ఉగ్రవాదుల ఇళ్ల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. గడిచిన ఆరు రోజుల్లో మన భద్రతా దళాలు 10 మంది ఉగ్రవాదుల ఇళ్లను కూల్చిపారేశాయి.

జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల నెట్‌వర్క్‌ను సమూలంగా నాశనం చేసేందుకే ఈ సోదాలు, కూల్చివేతలను కొనసాగిస్తున్నట్టు పోలీసు శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఇక.. నియంత్రణ రేఖ వద్ద పాక్ కవ్వింపు కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. వాటికి మన సైన్యం దీటుగా బదులిస్తోంది.






## ఏ రూపంలో ఉన్నా.. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** దేశంలో ఉగ్రవాదం ఏ రూపం లో ఉన్న తుద ముట్టించాలని దామరచర్ల మండల విద్యాధికారి బాలాజీ నాయక్ అన్నారు. జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ, ప్రాణాలు కోల్పోయిన అమరులకు బహుజన ఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకులైన ఉగ్రవాదులను చంపడం అత్యంత పాశవిక చర్య అన్నారు. ఈ ఘటనకు పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని అన్నారు... బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అధ్యక్షతన జరిగిన,కార్యక్రమం లో ఉపాధ్యాయులు మాలి సైదులు అంబటి వీరనారాయణ, స్కైలాబ్ నాయక్ ,అంబటి శ్రీను , కపూర్ నాయక్ శ్రీనివాస్ నాయుడు గొబ్బూరు శ్రీనివాస్ ,పంతుల నాయక్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ళ విజయకుమార్‌కు సన్మానం..

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూరేళ్ల విజయ్ కుమార్ కి ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యాంక్ ఆఫ్ బరోడా గోల్డ్ అప్రైజర్ అధ్యక్ష పదవి వ చ్చినందుకు తెలుగుదేశం పార్టీ నల్గొండ పట్టణ శాఖ వారి ఆధ్వర్యంలో నల్లగొండ తెలుగుదేశం పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయడం



జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామ రాజు యాదవ్ , తెలుగుదేశం నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్వి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షులు దుడుకు లక్ష్మీనారాయణ సమిష్టిగా హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు .ఈ సందర్భంగా వారందరూ మాట్లాడుతూ కూరెళ్ల విజయ్ కుమార్ కి ఉన్నత పదవులు అధిరోహించాలని సమిష్టిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కూరెళ్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకులో అధికారులకు కస్టమర్లకు నోట్లో నాలుకల మెదులుతూ తనదైన శైలిలో ఉన్నత పదవులను అధిరోహిస్తూనే ముందుకు వెళ్తున్న అన్నారు. ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకునూరి సత్యనారాయణ, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మునాస ప్రసన్న, జంపాల చంద్రశేఖర్ గంగాధర్ స్వరాజ్, గోగుల నాగరాజు, కంచనపల్లి క్రాంతికుమార్, అండెం తిరుపతయ్య గౌడ్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలివెళ్లిన మార్కండేయ నగర్ బీఆర్ఎస్ నాయకులు

**మైలర్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ మార్కండేయ నగర్ చెందిన భారతీయ రాష్ట్ర సమితి డివిజన్ సీనియర్ నాయకులు చలో వరంగల్ బహిరంగ సభకు ఆదివారం ఉదయం ప్రధాన కూడళ్లి వద్ద




బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి బయలుదేరారు.

ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు భాస్కర్ నేత మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతోంది. వరంగల్ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ దిశానిర్దేశం మేరకు భవిష్యత్ కార్యాచరణ ఖరారు చేయబడుతుంది. మైలర్ దేవ్ పల్లి డివిజన్ నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు సభలో పాల్గొనడం గర్వకారణం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యాదగిరి , మల్లేష్ నేత, గంజి దానంజాయి, ఉడుత సురేష్, అరుణ్ రెడ్డి, శివ కుమార్, రవి కుమార్, బుసం నరేష్, కల రాజు,బ్యానప్ప,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హననం రాజ్యాంగ విరుద్ధం

**ఆపరేషన్ కగార్‌ను విరమించుకోవాలి.**

**శాంతి చర్చలు ప్రారంభించాలి.**

**అడవులను ఆదాని,అంబానీలకు కట్టబెట్టే కుట్రలు మానుకోవాలి.**

**వామపక్ష పార్టీల,ప్రజా సంఘాల నేతలు.**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** చత్తీస్గఢ్ లోని కర్రెగుట్టలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మారణ కాండను ఆపివేయాలని,శాంతిని నెలకొల్పాలని,చర్చలు జరపాలని, వామపక్ష పార్టీల నాయకులు మరియు సామాజిక ప్రజా సంఘాల నేతలు కేంద్రాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర బలగాలను వెనక్కి తీసుకోవాలని,కేంద్ర ప్రభుత్వ మారణకాండ కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల మరియు సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు,సిపి(ఐ)ఎం పార్టీ ప్రతినిధి చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పనిగట్టుకొని హింసకు తెరలేపడం,మారణహోమం సృష్టించడం భారతదేశం ఆటవిక రాజ్యం కాదన్నారు. ఈ దేశంలోని అడవులలో నిక్షిప్తమై ఉన్న విలువైన ఖనిజ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికే కేంద్ర ప్రభుత్వం ఆదివాసులను అంతం చేయడానికి పూనుకున్నద రన్నారు. అడవులను కాపాడుతున్న ఆదివాసీలను ఏరివేసే అధి కారం కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు.దేశ సంపదను కాపాడుతున్న వారిపై కేంద్ర ప్రభుత్వం యొక్క చర్యలు దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏకపక్షంగా ఈ దేశ పౌరులను చంపడం విద్రోహపూర్వక చర్యన్నారు. సిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున మాట్లాడుతూ దేశంలోనే మేధావులు బుద్ధి జీవులు చర్చలతో సమస్యను పరిష్కరించు కోవాలని సూచించిన సూచన మేరకు సాయిధ పోరాటాన్ని ఎంచుకున్న మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించినప్పటికీ గత కొన్ని మాసా లుగా కేంద్ర ప్రభుత్వం వేయిల కోట్ల రూపాయలను వెచ్చించి నరమేధాన్ని సృష్టిస్తుందని,ప్రజాస్వామ్య మునగడకు ఇలాంటి చర్యలు తీవ్ర ప్రమాదం అని వారన్నారు. ఆదివాసీల జీవించే హక్కును హననం చేసే అధికారం కేంద్రానికి లేదన్నారు. రాజ్యాం గానికి లోబడి తక్షణమే శాంతి చర్చలు ప్రారంభించాలని, ఆదివాసి హక్కులను కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధినేత అయిన రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని ఆ రాజ్యాంగంలో ప్రస్తావించబడిన ఆదివాసి హక్కులను కాపాడే దిశగా తమ గొంతును విప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి,సిపిఎంఎల్ (ఎన్.డి.ఆర్)రాష్ట్ర నాయకులు కె.అనంతరెడ్డి, ప్రజాఫ్రంట్ జిల్లా బాధ్యులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశ మూలవాసులైన ఆదివాసీల ఆకాంక్షలు పట్టించుకోకుండా, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా మానవ రహిత పైలట్ లను ఉపయోగించి చత్తీస్గఢ్ అడవులను శత్రుదేశం గా ప్రకటించుకొని సైనిక బలగాలతో చేస్తున్న నరమేధం ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యలు అన్నారు.విధ్వంసక అభివృద్ధి నమూనాను అడ్డంపెట్టుకొని బిజెపి ఫాసిస్టు విధానాలతో ముంధుకు పోతుం ధన్నారు. ప్రజాస్వామిక డిమాండ్లను పట్టించుకోకుండా బిజెపి ఏకపక్షంగా ముందుకు పోతున్న విధానం చూస్తే అడవులను ఆది వాసీలను అన్యాక్రాంతం చేసి ఖనిజ సంపదను వెలికితీయడాని కేనని స్పష్టమవుతుందన్నారు. గత కొన్ని నెలల నుంచి సుమారు 500 మంది ఆదివాసీలను,మావోయిస్టులను కాల్చి చంపినా ఈ దేశంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గాని,ఈ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ కు గాని ఏం మాత్రం పట్టింపు లేదన్నారు.తక్షణమే కర్రెగుటల్లో కూంబింగ్ ఆపివేయాలని ఆదివాసి హక్కులను కాపాడాలని శాంతి చర్చలు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గాదపాక రమేష్,సి.పి.యు.ఎస్.ఐ జిల్లా కార్యదర్శి గద్దపాటి సురేందర్,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షం,ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ,బొమ్మ పాల అశోక్,టీఎస్ యు జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఐతగోని జనార్దన్ గౌడ్,విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.విజయకుమార్,ప్రజా సంఘాల నాయకులు చింతా నరసింహ, ఏడుకొండలు వెంకటేశం కెవిపిఎస్ నాయకులు బొల్లు రవీందర్,రావుల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలి

**- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి**







**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** భూ భారతి చట్టంపై అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి కోరారు.భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా ఆదివారం అయన నల్గొండ జిల్లా, నిడమనూరు మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

గతంలో ఉన్న ధరణి పోర్టల్ వల్ల అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరగడమే కాకుండా, గ్రామస్తుల మధ్య భూము లకు సంబంధించిన గెట్ల పంచాయతీలు, ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. ఎలాంటి నియమ, నిబంధన లేకుండా ధరణి అవినీతి అక్రమాలకు అవకాశం ఇచ్చిందన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రైతులు కోర్టుల చుట్టూ తిరిగి అలసిపోయారని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ధరణిని నిలిపివేసి కొత్త చట్టం తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గడచిన ఏడాదిన్నర కాలంలో మేధా వులు, అడ్వకేట్లు, ప్రజాప్రతినిధులు అందరితో సమాలోచనచేసి, చర్చించి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టంలో ఎన్నో సవరణలు చేసి చివరికి చట్టాన్ని తేవడం జరిగిందని, భవిష్యత్తులో అవసరమైతే మళ్లీ సవరణలు చేస్తామని తెలిపారు. ధరణిలో ఎదుర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరించే భూ భారతి వంటి మంచి చట్టంపై ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తాము ఈ అవగాహన సదస్సులలో పాల్గొంటామన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది భూ భారతి చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని, పారదర్శకంగా పనిచేయాలని ,ప్రతి గ్రామానికి వెళ్లి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం అవగాహనలో భాగంగా ఇప్పటివరకు 30 మండలాలలో అవగాహన కార్యక్రమాలను పూర్తి చేసామని చెప్పారు. త్వరలోనే ప్రతి గ్రామానికి గ్రామ పాలన అధికారి వస్తారని వారు అవినీతికి పాల్పడకుండా చూడాల్సిన బాధ్యత తహసిల్దార్‌పై ఉందన్నారు.

అలాగే నిడమనూరు మండలంలో సర్వేయర్ల కొరత ఉందని ,దీనిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే భూ భారతి చట్టం లోని 8,13,16 విభాగాల ప్రకారం లైసెన్స్ సర్వేయర్లను నియమించనుందని తెలిపారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ కృష్ణయ్య భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు .మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అంజయ్య, ఇతర ప్రజాప్రతినిధులు ,మండల అధికారులు ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

## షావలిన్ షాటోకాన్ స్పోర్ట్స్ కరాటే సమ్మర్ క్యాంపులు ప్రారంభం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా వారి ఆధ్వర్యంలో కరాటే సమ్మర్ క్యాంపులు ప్రారంభం అయినాయి . ఈ ప్రారంభోత్సవ ముఖ్యఅతిథి అమూల్య కాలనీ ప్రెసిడెంట్ అంబటి అంజయ్య చేతుల మీదుగా సమ్మర్ క్యాంపుల ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటపాటలతో పాటు మార్షల్ ఆర్ట్స్ విద్యని అభ్యసించడం వలన మనోధైర్యం కలిగి ఉంటారని అన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమ్మర్ క్యాంపుల వివరాలు :1. సాందీప్ హై స్కూల్ దేవరకొండ రోడ్, నల్గొండ. ప్రతిరోజు ఉదయం 5:30 గంటల నుండి 6:30 గంటల వరకు. 2. ది మాస్టర్ మైండ్స్ హై స్కూల్ దేవరకొండ రోడ్, నల్గొండ. ప్రతిరోజు ఉదయం 6:30 గంటల నుండి 7:30 గంటల వరకు. 3. లిటిల్ ఫ్లవర్ ఇన్స్టిట్యూషన్స్ సంజీవయ్య నగర్, నల్గొండ. ప్రతిరోజు



ఉదయం 7:30 గంటల నుండి 8:30 గంటల వరకు. 4. అమూల్య కాలనీ పార్క్ రేణుక ఎల్లమ్మ గుడి ఎదురుగా, పానగల్ రోడ్, నల్గొండ. ప్రతిరోజు ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు. 5. ఏకలవ్య హై స్కూల్ శివాజీ నగర్, నల్గొండ. ప్రతిరోజు సాయంత్రం 5:00 గంటల నుండి 6:00 గంటల వరకు.6. ద మాస్టర్స్ హై స్కూల్ వివేకానంద విగ్రహం దగ్గర, హైదరాబాద్ రోడ్, నల్గొండ. ప్రతిరోజు సాయంత్రం 6:00 గంటల నుండి 7:00 గంటల వరకు. 7. ఎన్. జి. కాలేజ్ హైదరాబాద్ రోడ్, నల్గొండ.

ప్రతిరోజు సాయంత్రం 7:00 గంటల నుండి 8:00 గంటల వరకు కొనసాగుతుంది.సమ్మర్ క్యాంప్ నిర్వాహకులు:షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ %ఢ% డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ 7వ డాన్ నాంపల్లి కనకారావు 88096627608 9849528349. సంప్రదించాలని కోరారు.

ఈ సమ్మర్ క్యాంపులు అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వీరాభిమాని విశిష్ట స్థాయి సేవలు

**ఎన్నో కుటుంబాలకు ఆసరా**

**చదువుకునే విద్యార్థులకు చేయూత**

**వైసిపి పార్టీనేత దైద కృష్ణారెడ్డి.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** వైయస్సార్సీపి పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని విశిష్ట సేవలు అందిస్తున్నారు . నల్లగొండ జిల్లా అనంతారం గ్రామపంచాయతీ దైదవారి గూడెం గ్రామానికి చెందిన ఓ పేదింటి రైతు కుటుంబానికి చెందిన దైద కృష్ణారెడ్డి అనే యువకుడు వైఎస్ఆర్ జగన్ మోహన్ రెడ్డి ఆయన తండ్రి రాజశేఖర్ రెడ్డి సేవలకు ఆకర్షితుడై ఆయన బాటలోనే నడుస్తూ ఉమ్మడినల్లగొండజిల్లా పరిధిలో ఉన్నటువంటి నిరుపేదల కుటుంబాలకు ఆసరాగా నిలిచి వారి మన్ననలు పొందుతున్నాడు, తిప్పర్తి మండలానికి చెందిన బిక్కుమల్ల నగేష్‌కు రెండు ఊపిరితిత్తులు చెడిపోవడంతో ఆక్సిజన్ కూడా పెట్టుకోలేని పేదరికంలో మగ్గిపోతున్నారని తెలుసుకొని ప్రతి నెల తనవంతు సహాయంగా ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలిచారు.అలాగే నూతనకల్ మండలానికి చెందిన పాషా సలీమా అనే కుటుంబానికి 10,000/- ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి కూడా వెన్ను దన్నుగా నిలిచారు, ప్రస్తుతం కృష్ణారెడ్డి హైదరాబాదు ఓ సంస్థలో ప్రైవేట్ ఉద్యోగిగా పని చేస్తూ తనకు వచ్చే జీతం నుండి తన





కుటుంబ అవసరాలకు కొంత డబ్బు తీసి మిగతా డబ్బు అంతా నిరుపేదలకే ఖర్చు పెట్టి తను పేదవాడి కంచంలో మెతుకుగా మారి వారి కడుపు నింపుతున్నానని కన్నీటి పర్యంతమయ్యారు. చదువుకునే పేద విద్యార్థులకు కూడా తన వంతు సహాయంగా నోటు పుస్తకాలుసీవీవీ పెన్నులు, ప్యాడ్లు, స్కూలు బ్యాగులు అందించి వారికి చేయూతగా నిలిచారు.



## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 27 (వార్తా వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ నేపథ్యంలో ఆదివారం వరంగల్ లో నిర్వహించే వేడుకల్లో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో వేలాదిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ అభిమానులు వరంగల్ తరలివెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత పాల్గొన్నారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com